


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 16-08-2026 | సంపుటి - 31 | సంచిక - 84 | రూ : 4 | పేజీలు: 8


# నీటి హక్కులపై రాజీ లేదు

## రాష్ట్రానికి దక్కాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతాం

- ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తాం
- జీఎస్‌డీపీని రెట్టింపు చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం
- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయమైన వాటాలో.. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, తెలంగాణకు దక్కాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ ప్రాధాన్య క్రమంలో పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామని, భవిష్యత్తుకు అవసరమైన విధానాలు, చట్టాలు, భారీ ప్రాజెక్టులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కార్యాచరణను సిద్ధం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతం ఐదు శాతం ఉన్న రాష్ట్ర జీడీపీని రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని, ఇతర రాష్ట్రాలతో గాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీ పడేలా ముందుకు నడిపిస్తున్నామని చెప్పారు. పోలీసు, ఇతర ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చినందున నిరుద్యోగులు ఇతర వ్యాపకాల్లోకి పోకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. త్వరలోనే ఆన్‌లైన్ విధానంలో ప్రజావాణి నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఎక్కడి నుంచైనా ఫిర్యాదులు, దరఖాస్తులు ఇవ్వొచ్చని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం సీఎం ప్రసంగించారు. తరువాయి 2లో

## ఎర్రకోట నుంచి మోదీ సందేశం

# యువత, క్రీడలకే ప్రాధాన్యం

- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని కీలక ప్రకటనలు
- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామని హామీ
- 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం లక్ష్యం, క్రీడా ప్రతిభ అన్వేషణకు కొత్త పథకం
- దేశవ్యాప్తంగా కోటి మంది యువతకు ఏఐలో నైపుణ్య శిక్షణ
- సెమీకండక్టర్, అణు విద్యుత్ రంగాల్లో భారీ లక్ష్యాల నిర్దేశం



ఢిల్లీ, ఆగస్టు 15 : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా యువత, విద్య, టెక్నాలజీ, క్రీడలు, పౌర రక్షణ, సెమీకండక్టర్, అణుశక్తి వంటి కీలక రంగాల్లో పలు ప్రతిష్టాత్మక తరువాయి 2లో

# అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం..

- కొండచరియలు విరిగిపడి నలుగురు కూలీలు మృతి చెందినట్లు అనుమానం
- ఆకస్మిక వరదలో ఐదుగురు ఆర్మీ జవాన్లు గల్లంతు
- భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టం



అరుణాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శుక్రవారం సాయంత్రం వేర్వేరు జిల్లాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతవగా, నలుగురు కూలీలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడమే ఈ దుర్ఘటనలకు ప్రధాన కారణం. దిబాంగ్ వ్యాలీ జిల్లాలోని పసు పానీ ఆర్మీ క్యాంపులో ఈ ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కారణంగా వచ్చిన ఆకస్మిక వరద, 5వ గ్రెనేడియర్‌కు చెందిన రెండు షెల్టర్లను ముంచెత్తింది. ఈ వరద ఉద్ధృతిలో ఏడుగురు సైనికులు కొట్టుకుపోగా, వారిలో ఇద్దరిని సిబ్బంది తరువాయి 2లో

## భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది : పుతిన్



- భారత్ ప్రగతిని ప్రశంసించిన పుతిన్
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత్‌కు శుభాకాంక్షలు
- భారత్-రష్యా బంధం మరింత బలపడుతుందని వ్యాఖ్య
- ఐఎస్ఎస్ నుంచి రష్యా వ్యోమగాముల శుభాకాంక్షలు
- భారత్-రష్యా అంతరిక్ష బంధాన్ని గుర్తుచేసిన కికినా

2లో

## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు..

# మన కేరాఫ్ అడ్రస్ అమరావతి: మంత్రి లోకేశ్



- విజయవాడలో 80వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని తమ విధానమని మరోసారి స్పష్టీకరణ
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- కులమతాలకు అతీతంగా స్వర్ణాంధ్ర సాధన కోసం పనిచేద్దామని పిలుపు

అమరావతి, ఆగస్టు 15 : కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమష్టి కృషితో స్వర్ణాంధ్రను సాధించుకుందామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని మరోసారి స్పష్టం చేశారు. "ఒకే రాష్ట్రంఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ తరువాయి 2లో

# ఆరు నెలలకో పోటీ పరీక్ష



- నిరుద్యోగులు ప్రతిపక్షాల మాయలో పడొద్దు
- సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

సంగారెడ్డి: నిరుద్యోగులు ప్రతిపక్షాల మాయమాటల్లో పడొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆరు నెలలకో పోటీ పరీక్ష నిర్వహిస్తామన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా, ప్రస్తుతం పది వేల పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. నిరుద్యోగుల అభ్యర్థన మేరకు వయోపరిమితిని రెండేళ్లు సడలించినట్లు చెప్పారు.

*** రేషన్ కార్డు.. పేదల ఆత్మగౌరవం**

రేషన్ కార్డు కేవలం బియ్యం తెచ్చిపెట్టే సాధనం మాత్రమే కాదు. అది ప్రజల ఆత్మగౌరవం. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఆమె స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం 32 నెలల పాలనలో రైతులు, మహిళలు, తరువాయి 2లో

## నల్సార్ విద్యార్థులకు

# క్షమాపణ చెప్పిన బీసీఐ ఛైర్మన్

- ఎన్‌రోల్‌మెంట్‌ను నిలిపివేస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై విచారం వ్యక్తం చేసిన బీసీఐ
- బీసీఐ చర్య అనవసరమని తప్పుపట్టిన సుప్రీంకోర్టు
- శాంతియుత నిరసన విద్యార్థుల హక్కు అని స్పష్టం చేసిన ధర్మాసనం




- సీజేఐ రాకను విద్యార్థులు వ్యతిరేకించడంతో మొదలైన వివాదం 2లో

## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

- ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం



# నీటి హక్కులపై రాజీ లేదు

హైదరాబాద్: కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయమైన వాటాలో.. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, తెలంగాణకు దక్కాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ ప్రాధాన్య క్రమంలో పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామని, భవిష్యత్తుకు అవసరమైన విధానాలు, చట్టాలు, భారీ ప్రాజెక్టులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కార్యాచరణను సిద్ధం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతం ఐదు శాతం ఉన్న రాష్ట్ర జీడీపీని రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని, ఇతర రాష్ట్రాలతో గాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీ పడేలా ముందుకు నడిపిస్తున్నామని చెప్పారు. పోలీసు, ఇతర ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చినందున నిరుద్యోగులు ఇతర వ్యాపకాల్లోకి పోకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. త్వరలోనే ఆన్‌లైన్ విధానంలో ప్రజావాణి నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఎక్కడి నుంచైనా ఫిర్యాదులు, దరఖాస్తులు ఇవ్వొచ్చని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం సీఎం ప్రసంగించారు.

**ఉద్యోగుల కృషితో...**

''పెట్టుబడులు ఆకర్షించడంలో, పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల కృషి ఎంతో ఉంది. వారికి ప్రతినెలా ఒకటిన జీతాలు ఇస్తున్నాం. విశ్రాంత ఉద్యోగులకు వంద రోజుల్లో రూ.6,000 కోట్లను బకాయిల కింద చెల్లించాం. ఇతర బకాయిలను సరైన సమయంలో అందిస్తాం. దేశంలోనే తొలి పూర్తిస్థాయి డిజిటల్ క్యాబినెట్ నిర్వహించాం.

**ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి కొత్త దిశ**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి 32 నెలలు పూర్తయింది. దెబ్బతిన్న వ్యవస్థలను గాడిలో పెట్టిన మా ప్రభుత్వం సంక్షేమాన్ని విస్తరించింది. అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించింది. పేదలకు ఆత్మగౌరవంతో కూడిన జీవన విధానాన్ని అందించే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. ప్రతి పథకంలో శాస్త్రీయ దృక్పథం ఉంది. 202526లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే రాష్ట్ర తలసరి ఆదాయం దాదాపు 91 శాతం అధికం. వ్యవసాయాన్ని పండగ చేస్తున్నాం. రైతు సంక్షేమం కోసం రూ.1.70 లక్షల కోట్లు వెచ్చించాం. రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు చెల్లించాం. 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణ ద్వారా కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం కలిగింది. సినీ కార్మికుల సంక్షేమం కోసం కూడా త్వరలో బోర్డు ఏర్పాటు చేస్తాం. మహాలక్ష్మి పథకం ద్వారా 34 లక్షల మంది మహిళలు ప్రతి రోజు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్నారు. మహిళా సంఘాలకు రూ.60,487 కోట్ల రుణాలు, రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ ఇచ్చాం.

**ఇందిరమ్మ ఇళ్లు**

పేదల ఆత్మగౌరవం నిలబెట్టేలా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం. రెండో విడతలో 5.50 లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ఈ ఏడాది పట్టణ ప్రాంత పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మిస్తాం. కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేస్తున్నాం. పరిశ్రమలు, పెట్టుబడులకు పెద్దపీట వేస్తున్నాం. టీజీఎస్ఐపాస్ ద్వారా రూ.1.95 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మరో 78 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. అమెజాన్ సంస్థ రాష్ట్రంలో 7 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతోంది.

*** ప్రభుత్వ భూములను కాపాడటానికి హైడ్రా**

ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మిస్తున్నాం. వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లలో మూడు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాం. 8 వైద్యకళాశాలలకు భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆహార కల్తీ నియంత్రణ, డ్రగ్స్ నియంత్రణను ఒకే వ్యవస్థ కిందకు తీసుకొచ్చాం. శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబాలకు ప్రత్యేక కృతజ్ఞతలు. పట్టణాల్లో ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించి.. హైవేలు, ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలు తగ్గించేందుకు కొత్తగా టీజీ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ప్రారంభించాం. చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను కాపాడటం కోసం హైడ్రాను ఏర్పాటు చేశాం. మూసీ పునరుజ్జీవ పథకంలో 55 కిలోమీటర్ల సమగ్ర అభివృద్ధి చేస్తున్నాం. మూసీ నిర్వాసితులు ప్రభుత్వానికి సహకరించాలి. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానం ఫ్యూచర్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలో తొలి నెట్ జీరో స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం. ఫ్యూచర్ సిటీ ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానం కాబోతుంది. ఫ్యూచర్ సిటీకి భూములు అందించిన రైతులకు అభినందనలు.. వారికి సరైన పరిహారం అందించి ఆదుకుంటాం. ఉద్యోగ మిత్రులు సహకారం అందించి ఆదాయాన్ని పెంచాలి. అందరి సహకారంతో రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీ పడేలా ముందుకు నడిపిస్తాం'' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

*** విద్యారంగంలో సంస్కరణలు**

విద్యారంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ఫలితంగా విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టాం. తెలంగాణ ప్రజల గుండె చప్పుడు అయిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.1,000 కోట్లు కేటాయించాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించాం. త్వరలో ఖేలో ఇండియా 2026 జరగనుంది. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. ఇప్పుడు దాని ద్వారా 456 పోస్టులు, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 7,437 పోస్టుల నియామకానికి నోటిఫికేషన్లు ఇచ్చాం. యువతకు విద్యతో పాటు నైపుణ్యం, ఉద్యోగం కల్పించడం కోసం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. త్వరలో 57 పాలిటెక్నిక్ కాలేజీలను ఏటీసీలుగా మారుస్తాం.

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం..

(మొదటిపేజీ తరువాయి)

సురక్షితంగా రక్షించారు. గల్లంతైన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు, అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో మరో దుర్ఘటన చోటుచేసుకుంది. కియోజరింగ్‌బయాచింగ్ రహదారి నిర్మాణ పనుల వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ శిథిలాల కింద పలువురు చిక్కుకోగా, నలుగురు కార్మికులు మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. ఈ రెండు ఘటనల సమాచారం అందిన వెంటనే, సమీపంలోని పోస్టుల నుంచి సహాయక బృందాలు రంగంలోకి దిగి గాలింపు, సహాయక చర్యలు చేపట్టాయి.

## ఆరు నెలలకో పోటీ పరీక్ష

సంగారెడ్డి: నిరుద్యోగులు ప్రతిపక్షాల మాయమాటల్లో పడొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆరు నెలలకో పోటీ పరీక్ష నిర్వహిస్తామన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా, ప్రస్తుతం పది వేల పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. నిరుద్యోగుల అభ్యర్థన మేరకు వయోపరిమితిని రెండేళ్లు సడలించినట్లు చెప్పారు.

**రేషన్ కార్డు.. పేదల ఆత్మగౌరవం**

రేషన్ కార్డు కేవలం బియ్యం తెచ్చిపెట్టే సాధనం మాత్రమే కాదు. అది ప్రజల ఆత్మగౌరవం. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఆమె స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం 32 నెలల పాలనలో రైతులు, మహిళలు, నిరుపేదలు లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. మా పథకాలపై చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. భారాస, భాజపా పార్టీలు ఒకే నాణేనికి బొమ్మాబొరుసులాంటివి. ఆ రెండు పార్టీలు ఏనాడైనా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని ఆలోచించాయా? గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల పేరుతో మోసం చేసింది. మా ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఏడున్నర లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదు. రెండు పడక గదుల ఇళ్లు పంపిణీ చేసిన ప్రాంతాల్లో భారాస ఓట్లు అడగాలి.. ఇందిరమ్మ ఇళ్లున్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందని గతంలో నేను చేసిన సవాల్‌కు కట్టుబడి ఉన్నా. ఒంటరి, వితంతు మహిళలకు రెండున్నర లక్షల పింఛన్లు పంపిణీ చేయాలని నిర్ణయించాం. అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేసే బాధ్యత మా ప్రభుత్వానిది. దేశంలో తెలంగాణ రైతులకు అత్యల్ప రుణభారం ఉందని ఇటీవల కేంద్రం ప్రకటించింది. దీనికి కారణం మేం అమలు చేసిన రుణమాఫీయే. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల మాఫీ□ కోసం రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం.

భారత్ తనకంటూ

## ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది : పుతిన్

(మొదటిపేజీ తరువాయి)

భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్టపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు. భారత్ అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆండ్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ రష్యా అంతరిక్ష సహకారాన్ని వారు గుర్తుచేశారు. 1975లో ఆర్యభట ఉపగ్రహ ప్రయోగంతో మొదలైన సహకారం 1984లో రాకేశ్ శర్మ అంతరిక్షయాత్రతో మరింత బలపడిందని కికీనా చెప్పారు. ప్రస్తుతం గగన్‌యాన్ కోసం భారత వ్యోమగాములకు రష్యాలో శిక్షణ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్, రష్యా స్నేహం చిరకాలం కొనసాగాలని ఫెద్యాయెవ్ ఆకాంక్షించారు.

## ఎర్రకోట నుంచి మోదీ సందేశం.. యువత, క్రీడలకే ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలను ప్రకటించారు. దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఈ నిర్ణయాలు కీలకపాత్ర పోషిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్**

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. ఖరీదైన కోచింగ్ క్లాసుల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని ఈ పథకం తగ్గిస్తుందని ఆయన తెలిపారు. "తమ పిల్లలను కోచింగ్‌కు పంపకపోతే అది తమ కుటుంబ ప్రతిష్టకు భంగమని చాలా మంది తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఈ ఒత్తిడితో ఆర్థిక స్థోమత లేకపోయినా అప్పులు చేసి మరీ పిల్లలను కోచింగ్ సెంటర్లకు పంపిస్తున్నారు. ఈ భారాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని మోదీ వివరించారు. దేశంలో ఉన్న డిజిటల్ మౌలిక సదుపాయాలు, నిపుణులైన ఉపాధ్యాయులను ఉపయోగించుకుని ఈ ఉచిత కోచింగ్ నెట్‌వర్క్‌ను నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**క్రీడలు, ఒలింపిక్స్‌పై భారీ లక్ష్యాలు**

క్రీడా రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదుగుతోందని, 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మోదీ స్పష్టం చేశారు. అయితే, ఒలింపిక్స్‌లోని అనేక క్రీడాంశాల్లో కనీసం అర్హత కూడా సాధించలేకపోవడం విచారకరమని అన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు దేశవ్యాప్తంగా క్రీడా ప్రతిభ అన్వేషణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. "5 నుంచి 15 ఏళ్లలోపు వయసున్న పిల్లల్లో క్రీడా నైపుణ్యాలను గుర్తించి, వారికి ప్రపంచస్థాయి శిక్షణ ఇస్తాం. 2036 నాటికి ఒలింపిక్స్‌లోని అత్యధిక ఈవెంట్లలో మన అథ్లెట్లు పాల్గొనేలా చూడటమే మా లక్ష్యం" అని మోదీ తెలిపారు.

**టెక్నాలజీ, వ్యూహాత్మక రంగాల్లో స్వయంసమృద్ధి**

మారుతున్న ప్రపంచంలో చిప్స్ (సెమీకండక్టర్లు) ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ప్రధాని, ఈ రంగంలో భారత్‌ను స్వయంసమృద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. "ఇప్పటికే దేశంలో మూడు కీలకమైన సెమీకండక్టర్ ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. రాబోయే 78 ఏళ్లలో మరో 5 నుంచి 8 కొత్త ప్లాంట్లు కార్యకలాపాలు ప్రారంభిస్తాయి" అని ఆయన వెల్లడించారు. దీనితో పాటు కోటి మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణ అందిస్తామని ప్రకటించారు. ఏఐ రంగంలో ప్రపంచానికి నాయకత్వం వహించే సత్తా భారత యువతకు అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు. అణు విద్యుత్ రంగంలోనూ భారత్ భారీ లక్ష్యాలను నిర్దేశించుకుందని మోదీ తెలిపారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాబోయే 67 ఏళ్లలో ఐదు కొత్త అణు రియాక్టర్లను అందుబాటులోకి తీసుకువస్తామని, ఫాస్ట్ బ్రీడర్ న్యూక్లియర్ టెక్నాలజీలో భారత్ సాధించిన పురోగతి అణు ఇంధన స్వయంసమృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు.

## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి: మంత్రి లోకేశ్

(మొదటిపేజీ తరువాయి)

మా విధానం. మనం అడ్రస్ లేని వాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి" అని ఆయన పునరుద్ఘాటించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం**

విద్యా వ్యవస్థలో తాము చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని గర్వంగా ప్రకటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్లు, డొక్కా సీతమ్మ గారి పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేకుండా చేశామని, పాఠ్యపుస్తకాలపై కానీ, పాఠశాలల వద్ద కానీ ఎక్కడా ముఖ్యమంత్రి లేదా తన ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. చరిత్రలో తొలిసారిగా, పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫోటోలతో ప్రకటనలు ఇచ్చామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించినట్లు వెల్లడించారు.

*** మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం**

లక్షలాది మంది త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని లోకేశ్ అన్నారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాశ్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను ఎగురవేయడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. తన తాత, స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద ఉన్న జిల్లాలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడం అరుదైన గౌరవమని తన వ్యక్తిగత ఆనందాన్ని పంచుకున్నారు. విజయవాడ నగరం విద్య, కళలకు నిజమైన రాజధాని అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్సార్ విద్యార్థులకు క్షమాపణ చెప్పిన బీసీఐ చైర్మన్

నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా విద్యార్థులకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా క్షమాపణలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన ఒక లేఖను విడుదల చేశారు. ఈ వివాదానికి సంబంధించి తాను రాసిన లేఖ లేదా చేసిన వ్యాఖ్యలు విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసి ఉంటే, అందుకు క్షమించాలని ఆయన కోరారు. "విచారం వ్యక్తం చేయడం అనేది ప్రతిష్ఠకో లేదా అహంకారానికి సంబంధించిన విషయం కాదు. మన విద్యార్థుల భావాలకు, వారి ఆందోళనలకు విలువ ఇవ్వడమే అత్యంత ముఖ్యం" అని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. నల్సార్ 2026 గ్రాడ్యుయేట్ బ్యాచ్ విద్యార్థులను న్యాయవాదులుగా నమోదు చేయవద్దంటూ బీసీఐ ఇటీవల రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరుకావడాన్ని సుమారు 450 మంది విద్యార్థులు వ్యతిరేకించడంతో బీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. నీట్ యూజీ పేపర్ లీక్ వ్యవహారంలో విద్యార్థుల నిరసనలకు సంబంధించిన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్ స్పందించిన తీరును ఆక్షేపిస్తూ వారు ఈ నిరసన తెలిపారు. అయితే, బీసీఐ ఉత్తర్వులపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత రావడంతో గంటల వ్యవధిలోనే ఆ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ వివాదంపై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంటుందని, ఈ విషయంలో బీసీఐ జోక్యం అనవసరమని ధర్మాసనం స్పష్టం చేసింది. తాజాగా బీసీఐ చైర్మన్ బహిరంగంగా క్షమాపణలు చెప్పడంతో ఈ వివాదం సద్దుమణిగింది.

## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది: ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్) కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె యువతకు ముఖ్యమైన సందేశం ఇచ్చారు. "మీరు ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలి. ఎందుకంటే చిన్న తప్పు కూడా వేరొకరికి తీవ్ర పరిణామాలు కలిగించవచ్చు" అని ఆమె చెప్పారు. మోటార్‌సైకిల్ తయారీలో ఒక చిన్న భాగంలో తప్పు జరిగితే, కొనుగోలు చేసిన వ్యక్తికి ప్రమాదం, నష్టం కలగవచ్చని ఉదాహరణగా చెప్పారు. బ్యాంకింగ్ రంగంలో కూడా ఒక వెయ్యి రూపాయల బదులు లక్ష రూపాయలు పంపితే నష్టం ఎవరికి వస్తుందని ప్రశ్నించారు. డిజిటల్ సమాచారం నిర్వహణలో తప్పు జరిగితే కస్టమర్‌కు కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరించారు. "మీరు నష్టపోరు, వేరొకరు భరించాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి క్షణం పరిపూర్ణంగా పని చేయండి" అని ఆమె సూచించారు.

# అర్హులకే ఉచిత సంక్షేమ ఫలాలు అందాలి

**: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**– స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండావిష్కరణ చేసిన తుమ్మల**



ప్రజాస్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ , చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆహార భద్రతలో భాగంగా అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తూ కుటుంబంలోని ప్రతి సభ్యునికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అదనపు వ్యయం చేస్తున్నప్పటికీ నిజమైన పేదల కడుపు నింపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన పేదలకే చేరాలని, అర్హత లేని వారు వాటిని పొందకుండా నిజమైన లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

*** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పరేడ్‌ను తిలకించారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారులుగా ఎంపికైన వారికి ప్రశంసాపత్రాలను అందించారు. వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో గండ్ర దంపతులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్పూర్తి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. తర్వాత భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు ఎండీ క్వార్టర్స్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లోనూ గండ్ర దంపతులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్పూర్తి : భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఏవో ఫర్హానా, ఆర్ఐలు, డీపీఓ సిబ్బంది, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్పూర్తి : దేశభక్తి, జాతీయ స్పూర్తి వెల్లివిరిసేలా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కలెక్టర్ రాహుల్ శర్మ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంతకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుందారం ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జనగామ, ప్రజాస్పూర్తి : జిల్లా లోని లింగాల ఘణపురం మండలం కుందారం ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కూకట్ల రాజు ముఖ్యఅతిథిగా హాజరుకాగా,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిట్ల రవిశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన ఈ.రాజేష్‌కు సర్పంచ్ రూ.6 వేలు, ద్వితీయ స్థానం సాధించిన కె.అంజలి కి రూ.4 వేలు నగదు బహుమతులు అందజేశారు. వార్డు సభ్యులు బైరు శ్రీకాంత్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు వరుసగా రూ.3 వేలు, రూ. 2 వేలు అందించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట మల్లారెడ్డి రూ.1,000, మాజీ వార్డు సభ్యులు వీర స్వామి రూ.1,000 నగదు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు మరిపల్లి సంధ్య, జక్కుల రంజిత్, ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, కృష్ణవేణి, సుధారాణి, రజిత, రమాదేవి, రాములు, రజినీ, దినేష్, యువజన సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజాస్పూర్తి , భైంసా : శనివారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగర వేశారు. జాతీయ గీతాలాపన, గేయాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతా లాపన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎమ్మెల్యేలు కలిసి విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి, వారిని అభినందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శనను తిలకించి, స్టాళ్లను వీక్షించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఏఎస్పి సాయి కిరణ్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా ఉంటా

- **బిఆర్ఎస్ యువ నాయకులు ధీరజ్‌రెడ్డి**
- **ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం**



అందోలు, ప్రజాస్పూర్తి: ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు విద్యనభ్యసించడంలో అండగా ఉంటానని బిఆర్ఎస్ యువ నాయకులు ఎన్. ధీరజ్‌రెడ్డి అన్నారు. అందోలు మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో 2025-26 సంవత్సరంలో వార్షిక పరీక్షల్లో ఉసిరికపల్లి నిహారిక మొదటి ర్యాంకు సాధించగా, చెక్రాల సుమిత్ర ద్వితీయ, దేవునూరి స్నేహిత తృతీయ ర్యాంకులు సాధించారు. జనవరి నెలలో పాఠశాలలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఇచ్చిన పిలుపు మేరకు నోమన్నగారి ధీరజ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహకం అందజేస్తానని మాట ఇచ్చారు. శనివారం జరిగిన స్వాతంత్ర వేడుకలకు ఆయన హాజరై ఇచ్చిన హామి మేరకు మొదటి బహుమతి రూ.5వేలు, రెండవ బహుమతి రూ.2వేలు, తృతీయ బహుమతి రూ.వేయి చొప్పున ముగ్గురు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు భవిష్యత్‌లో ఇంకా ఎన్నో మంచి మార్కులు సాధించి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. దీంతో ఉన్నత చదువులను అభ్యసించాలన్నారు. పేద విద్యార్థులు విద్యనభ్యసించడంలో తనవంతు సహాకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.

**- గ్రామస్తుల అభినందనలు:**

యువ నాయకుడు ధీరజ్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించడం పట్ల ఆయన ఉదార స్వభావాన్ని, సమాజంపై అతనికున్న బాధ్యయుతమైన దృక్పథంపై గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ ఉదారిత దయాగుణం ఇలాగే కొనసాగి భవిష్యత్‌లో మరిన్ని గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటున్నట్లు ఆయన తొటి స్నేహితులు, అభిమానులు కోరుకుంటున్నామన్నారు.

## వలిగొండలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వలిగొండ, ప్రజాస్పూర్తి : వలిగొండ మండల కేంద్రంలో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయం వద్ద దశరథ నాయక్ ఎంపీడీవో కార్యాలయం వద్ద జలంధర్ రెడ్డి పోలీస్ స్టేషన్ వద్ద శ్రీకాంత్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ జర్నలిస్ట్ యూనియన్ ఆఫీస్ వద్ద మారగోని శ్రీనివాస్ గౌడ్ ఇంకా పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద పతాకావిష్కరణ చేశారు అదేవిధంగా మోటార్ డ్రైవింగ్ అసోసియేషన్ నాయి బ్రాహ్మణ సంఘం ఇంకా పలు సంఘాల ఆధ్వర్యంలో వాడ వాడల మువ్వన్నెల జెండా లు రెపరెపలాడాయి ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ ,మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న గౌడ్ ,భాస్కర్ గౌడ్, పబ్బు సురేందర్ ,కొండూరు సాయి , చిలుగూరు సత్తిరెడ్డి పాల్గొన్నారు

## సంక్షేమం.. అభివృద్ధే లక్ష్యం

*** 80వ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్పూర్తి : సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తదితరులు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భువనగిరి, ప్రజాస్పూర్తి : 80వ, భారత స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ ,జడ్పీ సి ఈ ఓ శోభారాణి జిల్లా అధికారులు, అమరవీరుల కుటుంబాలు సభ్యులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు ప్రతిభా పురస్కారం

**ఉత్తమ వైద్యుడిగా డాక్టర్ రమేష్ రెడ్డికి ప్రశంసా పత్రం**



హుస్నాబాద్, ప్రజాస్పూర్తి : హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్ రెడ్డికి జిల్లా ఉత్తమ వైద్యుడిగా ప్రశంసా పురస్కారం లభించింది. జిల్లా పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి చేతుల మీదుగా డాక్టర్ రమేష్ రెడ్డి ఈ ప్రశంసా పురస్కారాన్ని అందుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరచడంతో పాటు రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్ రమేష్ రెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నందుకు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.తన సేవలను గుర్తించి ప్రశంసా పురస్కారం అందించడం ఎంతో సంతోషంగా గౌరవంగా ఉందన్నారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి కి డాక్టర్ రమేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

# ఎఫ్‌బీఓ మృతికి కారణమైన నలుగురు నిందితులు అరెస్ట్




ప్రజాస్పూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:వేటగాళ్లు అటవీ జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఎఫ్‌బీఓ మృతిచెందిన ఘటనలో నలుగురు నిందితులను బూర్గంపాడు పోలీసులు అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఈనెల 11వ తేదీన నకిరేపేట అటవీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా అటవీ జంతువులను విద్యుత్ షాక్ ద్వారా వేటాడేందుకు విద్యుత్ తీగలను అమర్చినట్లు సమాచారం అందడంతో ఎఫ్‌బీఓ బానోతు నవీన్, డీఆర్ఓ అనార్కలి, ఇతర సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లారు. అక్కడ నిందితుల కోసం గాలిస్తుండగా అక్రమంగా అమర్చిన విద్యుత్ తీగ తగలడంతో నవీన్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. డీఆర్ఓ అనార్కలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు కారణమైన నిందితుల కోసం పోలీసులు ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టారు. లక్ష్మీపురం గ్రామంలోని ఆవుల నాగిరెడ్డి, దాసరి నరేష్, తాటి వీరబాబు ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకోగా వారు పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు పట్టుకున్నారు. వారి సమాచారంతో మరో నిందితుడు కన్నెదారి అనంతయ్యను నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలోని అతని నివాసం వద్ద అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి బైండింగ్ వైరు, విద్యుత్ తీగలు అమర్చేందుకు, కర్రలు పాతడానికి ఉపయోగించే గడ్డపలుగు, ఖాళీ క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

# వెంచర్ గ్రీన్ పార్క్, ప్రైవేట్ ప్లాట్ ఆక్రమణ

ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా: అర్బన్ మండల పరిధి లో గల మల్లెమడుగు రెవెన్యూ గ్రామం 272/అ,274/అ సర్వే నెంబర్లతో 30 ఏళ్ల క్రితం వేసిన ఓ వెంచర్ లో గ్రీన్ పార్క్ కు కేటాయించిన స్థలాన్ని కొందరు ఆక్రమణ దారులు కబ్జా చేసి అక్రమంగా ఇళ్ళు నిర్మించుకున్నారు. అదే వెంచర్ లో 25 సంవత్సరాల క్రితం చట్ట బద్దంగా కొనుగోలు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న కొందరి ప్లాట్లను సైతం ఆక్రమించి చట్ట విరుద్ధంగా,అనుమతులు లేకుండా ప్రైవేట్ సీసీ రోడ్లు,డ్రైనేజీలు నిర్మించుకున్నారు.ఇదేంటని ప్రశ్నించిన ప్లాట్ ఓనర్ పై భౌతిక దాడులకు పాల్పడుతున్నారు.2003 లో కొనుగోలు చేసి 2003 లోనే రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్లను సైతం కబ్జారాయుళ్ళు వదిలిపెట్టలేదు. అక్రమంగా ఇళ్ళు నిర్మించుకున్న సదరు వ్యక్తి తనపలుకుబడి ఉపయోగించి తయారు చేసిన నకిలీడాక్యుమెంట్ లో సైతం ఉత్తరం దిశలో ప్లాట్ నెంబర్ 12 అని ఉండటం కొసమెరుపు.కబ్జా చేయడం కోసం 12 వ నెంబర్ ప్లాట్ లో ప్రభుత్వం వేయాల్సిన సీసీ రోడ్డు ను సొంత నిధులతో వేసుకున్నారంటే కబ్జారాయిల్లు ఎంతటి ఘనులో చెప్పవచ్చు. సమస్య పరిష్కరించమని స్థానిక కార్పొరేటర్ ను వేడుకొనగా 10 లక్షలు డిమాండ్ చేశారు.10 లక్షలు ఇవ్వలేక దిక్కు తోచని స్థితిలో మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశాము.అసలు ఆ వెంచర్ కు సంబంధించిన ఒరిజినల్ మ్యాప్ బయటకు తీసి, రీ సర్వే చేసి ఎన్ని ప్లాట్లు ఉన్నాయో,ఎంత స్థలం గ్రీన్ పార్క్ కు కేటాయించారు?,ఇపుడు ఆ గ్రీన్ పార్క్ ఎవరి ఆధీనంలో ఉన్నది ?ఎవరు కబ్జా చేశారు?ఎవరు అక్రమ ఇళ్ళు నిర్మించారు?లేదా ఆ గ్రీన్ పార్క్ స్థలం ఎటు మాయం అయిందో తేల్చాలని డిమాండ్ చేశారు.మా సొంత ప్లాట్ లో అక్రమంగా వేసిన సీసీ రోడ్ ను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

## మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అవరణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



మేడిపల్లి , ప్రజాస్ఫూర్తి : మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి మరాటి మల్లేష్, ఉపాధ్యక్షుడు చింత రమేష్, కార్యవర్గ సభ్యులు భూషా గణేష్, జక్కు భగీరథ్ రెడ్డి, మరాటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లాగ్ కోడ్ ఉల్లంగించి వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

*** చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**



సంగారెడ్డి, ప్రజాస్ఫూర్తి : జిన్నారం మున్సిపాలిటీలో 2వ వార్డు ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం వివాదాస్పదంగా మారింది. మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్‌తో కలిసి తన వార్డులో జాతీయ జెండాను ఎగురవేశారు. సాయంత్రం వేళ అవుతున్నప్పటికీ ఎగురవేసిన జాతీయ జెండాను తిరిగి దించకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లాగ్ కోడ్ నియమాలను పాటించకుండా, జాతీయ జెండా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డిపై సంబంధిత అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తమ హెల్త్ ఆఫీసర్ గా అవార్డు అందుకున్న ఎస్. అనురాధ



భువనగిరి , ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎస్ అనురాధకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ హెల్త్ ఆఫీసర్ గా ఎస్ అనురాధకు అవార్డు ను రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉత్తమ హెల్త్ ఆఫీసర్ గా అవార్డు అందుకున్న అనురాధకు వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## శేరిగూడ గ్రామ పంచాయతీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిగూడ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కొండం శారద శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో, డిప్యూటీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీ కార్యాలయం శేరిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా శేరిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులందరికీ ఉపసర్పంచ్ మల్కయ్యా గారి గోవర్ధన్ రెడ్డి ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్ బుక్స్,కంబాక్స్ లు , పిల్లలకి షూస్ అండ్ సాక్సులు, భహుమతులు గా అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండం శంకరయ్య గౌడ్, మల్కయ్య గారి సత్యనారాయణరెడ్డి కొండం శేఖరయ్య గౌడ్, పసుల సాయి యాదవ్, మల్కయ్య గారి లింగారెడ్డి, జగన్ గౌడ్, అక్కలి జంగయ్య గౌడ్, రామస్వామి గౌడ్, పి. శ్రీనివాస్ రెడ్డి, గజ్జల వెంకటయ్య, రాజేష్ గౌడ్, కార్తిక్ గౌడ్, పూర్ణ చందర్ గౌడ్, ప్రశాంత్ యాదవ్, ఎ. యాదయ్య గౌడ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, పి. శివ, పి. మహేష్, ఎ. శివ గౌడ్ , కొండం వెంకటయ్య గౌడ్, ధైతరం శ్రీనివాస రెడ్డి, బైరమోని వెంకటయ్య,m వినోద్ కుమార్ మరియు గ్రామ పంచాయతీ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## ఉప్పరిగడ్డలో స్వాతంత్ర్య వేడుకలు



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : ఫరూక్‌నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ చందు నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతయ్య శ్రీలత, గ్రామ కార్యదర్శి అశోక్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా గ్రామంలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసింది.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షారైనా, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఈఈ మహేష్ బాబు, కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇక జాప్యం వద్దు: మంత్రి తుమ్మల

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్త గూడెం:సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా భూసేకరణను వేగవంతం చేసి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం అశ్వాపురం మండలం బిజీకొత్తూరు వద్ద సీతారామ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్ పనులు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారామ ఎత్తిపోతల పథకం పంపును ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు సహకరించాలని కోరారు. కొంతమంది రైతుల కారణంగా పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టు పనులు నిలిచిపోకూడదని అన్నారు. ఈ నెలాఖరులోగా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గూర్స్ హై స్కూల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లో గల ఠాగూర్స్ హై స్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ బండారి సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిమిక్రీ కళాకారుడు, నటుడు, వాఖ్యాత లోహిత్ కుమార్, రచయిత రమేష్ కార్తిక్ నాయక్, సీని ఎడిటర్ ప్రవీణ్ పూడి, అడ్వకేట్, ఠాగూర్స్ స్కూల్ పూర్వ విద్యార్థి రవి శంకర్, రెడ్ క్రాస్ సోసైటి మెంబర్, పారిశ్రామిక వేత్త ఎ.వి.రావు, మహారాష్ట్ర బ్యాంక్చింతల్ బ్రాంచ్డిప్యూటిమేనేజర్ జనగామ్రాకేష్, ప్రతిభ అవార్డు గ్రహిత, గోల్డ్ మెడలీస్టు నీలిమా, ఎంగేజ్ వి.ఆర్.టీమ్ ఎం.శివ కుమార్, సాప్ట్వేర్ డెవలపర్స్ మేనేజర్ శ్రీకాంత్ రాయవరపు , స్వామి వివేకానంద యూత్అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, స్థానిక నాయకులు అబ్దుల్ ఖాదర్ లు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులను హెడ్ బాయ్, హెడ్గర్ల్ లను నియమించి బ్యాడ్జ్లను అందజేశారు. ఈ సందర్భంగా సాప్ట్వేర్ డెవలపర్స్ మేనేజర్ శ్రీకాంత్ రాయవరపు దంపతులు అందించిన ఆర్థిక సహాయాన్ని 2025 26 పదవ తరగతిలో టాపర్గా నిలిచిన విద్యార్థులకు కె.హర్షితకు రూ.10 వేలు, రక్షితకు రూ.7 వేలు, కార్తిక్ రూ. 5 వేలు నగదు బహుమతులను అందజేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరింపజేశారు. అంతకుముందు మార్చ్ఫాస్ట్ నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బండారి నేహా, వెలుగు ఎడ్యుకేషనల్ట్రస్టు వ్యవస్థాపకులు ఇక్కుర్తి నారాయణ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిలువేరు సమ్మయ్య గౌడ్‌కు ముఖ్య నాయకుల ఘన సన్మానం

*** కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి. ఏఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ నియమితులైన సందర్భంగా ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ సమ్మయ్య గౌడ్‌కు ఉన్న ప్రజాసేవ అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఉపయోగించుకోవాలని అన్నారు. చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్, జూనియర్ నాయకులను ప్రజలను, కార్యకర్తలని అందరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సునీత వెంకన్న నాయక్,వైస్ చైర్మన్ అల్లం రమ నాగేశ్వరరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సునీత దుర్గేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ సర్పంచ్ బండారి దయాకర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హోలం కృష్ణుడు, వసంతరావు, పోలపాక నాగరాజు,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మురళి, రఫీ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




జిన్నారం, ప్రజాస్ఫూర్తి : జిన్నారం మున్సిపల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలో చైర్మెన్ జనార్ధన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆంటోనీ, ఉట్ల గ్రామంలో కౌన్సిలర్ బత్తుల మహేష్, జిన్నారంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ లు స్వప్న రాజేందర్ రెడ్డి, దీప ప్రవీణ్,జాతీయ జండాలు ఆవిష్కరించారు. జిన్నారంలో నీ వివేకానంద పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి. గడ్డపోతారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తాన్య,చైర్మెన్ గద్దె సుష్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## 'ఉత్తమ' అవార్డు అందుకున్న సీఐ సంజీవ్



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఉత్తమ పోలీస్ ఆఫీసర్ అవార్డును కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ శనివారం ఖమ్మం పరేడ్ గ్రౌండ్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతులమీదుగా అందుకున్నారు. కూసుమంచి సర్కిల్ లోని తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు గ్రామంలో ఇటీవల వృద్ధురాలి మర్డర్ కేసును చాకచక్యంగా వెలికి తీసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దీంతో ఉత్తమ పోలీస్ ఆఫీసర్ గా ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వాతం త్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రశంసపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐ సంజీవ్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఉత్తమ పోలీస్ అవార్డును అందుకోవడంతో నాపై మరింత బాధ్యత పెరిగిందని ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించుటలో తన కర్తవ్యాన్ని నెరవేరుస్తానని పేర్కొన్నారు. దీంతో కూసుమంచి సర్కిల్ లోని ఎస్ఐలు నాగరాజు, దివ్యశ్రీ, జగదీష్, సంతోష్, పోలీస్ సిబ్బంది సీఐ సంజీవ్ కు అభినందనలు తెలిపారు.

## కూసుమంచి మండలవ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు




కూసుమంచి,ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండలవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీ సైదులు జాతీయజెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్ జాతీయజెండా ఎగురవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై నాగరాజు, పశువుల ఆసుపత్రిలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఎంఈవో, ఏపీఎం తదితర ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయజెండా ఎగువేశారు.. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఈఓ జానీబాబకు అరుదైన గౌరవం



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: మండలంలో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఆధునిక సాగు విధానాలు, ఎరువులు, విత్తనాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ విశేష సేవలు అందించిన కూసుమంచి మండల వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) ఎం.డి. జానీబాబకు అరుదైన గౌరవం దక్కింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ వ్యవసాయ విస్తరణాధికారిగా ఎంపికైన జానీబాబ శనివారం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రశంసా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా జానీబాబ మాట్లాడుతూ..తన సేవలను గుర్తించి ఉత్తమ ఏఈఓగా ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. జానీబాబాకు లభించిన ఈ గౌరవంపై కూసుమంచి మండల రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అభినందనలు తెలిపారు.

## మొక్కతో ఎస్పీకి పుట్టినరోజు శుభాకాంక్షలు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పుట్టినరోజు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎస్పీకి మొక్కను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా సైతం ఎస్పీకి మొక్క బహూకరించారు. మొక్కలను అందించడం ద్వారా భవిష్యత్తు తరాలకు మంచి సందేశాన్ని అందించడం శుభపరిణామమని ఎస్పీ అన్నారు. పుట్టినరోజు వేడుకల్లో మొక్కలు నాటడం, ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న నైనికను ఎస్పీ అనినందించారు.

# గౌరవెల్లి రిజర్వాయర్ పై ఎన్జీటీ కేసు రద్దు చేయించడంలో ప్రభుత్వం విఫలం

* **ప్రాజెక్టుపై ఉన్న కేసులను తొలగించి నీళ్లు నింపే బాధ్యత మంత్రి పొన్నందే.**
* **హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, వొడితల సతీష్ కుమార్.**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: హుస్నాబాద్ మెట్ట ప్రాంతానికి జీవనాధారమైన గౌరవెల్లి రిజర్వాయర్ పై ఉన్న ఎన్జీటీ కేసును తొలగించి ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. శనివారం హుస్నాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు గడిచినా స్థానికంగా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కనీసం ఎన్జీటీ కేసును రద్దు చేయించలేకపోయాడని విమర్శించారు. ముంచుకొస్తున్న కరువు పరిస్థితుల దృష్ట్యా వెంటనే ఎన్జీటీ కేసును ఎత్తివేయించి ప్రాజెక్టులో నీళ్లు నింపినట్లైతే బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు పంటలు పండుతాయి అన్నారు. ప్రాజెక్టులో నీళ్లు నింపే బాధ్యతను మంత్రి పొన్నం తీసుకోవాలని సూచించారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టును పూర్తిచేసి ట్రయల్ రన్ కూడా చేసి నీళ్లు నింపామని చెప్పారు.ఇప్పుడు ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రాజెక్టు పూర్తి కావడం తట్టుకోలేక కొందరిని ఉసిగొలిపి ఎన్జీటీలో కేసులు వేయించి ప్రాజెక్టును అడ్డుకున్నారని ఆరోపించారు. వాళ్లు వేయించిన కేసులు ఇప్పుడు వారి మెడకే చుట్టుకున్నాయని ఎద్దేవా చేశారు.కేవలం పర్యావరణ అనుమతుల కేసులు కోర్టు కొట్టి వేయడంతోనే పటాకాలు కాల్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాన అడ్డంకి అయిన ఎన్జీటీ కేసు అలాగే ఉందని ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం హాస్యాస్పదమన్నారు. ఇకముందు పర్యావరణం, ఎన్జీటీ అనుమతులపై కోర్టుకు రావద్దని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది అనేది గమనించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం లోను ప్రధాన సమస్యల పరిష్కారం లోను ఇక్కడి నాయకులు దృష్టి సారించడం లేదని అన్నారు. రహదారుల్లో బొమ్మలు పెట్టి అక్కడక్కడ పార్కులు కట్టి కేవలం పై మెరుగులకు సంబంధించిన పనులు చేయడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. సకాలంలో పనులు పూర్తిచేసి సాగు, తాగునీరు అన్నివ్వాలని లేకుంటే రాబోయే రోజుల్లో ఎదురయ్యే తాగునీటి సమస్యల పై ప్రజలు చేసే ఆందోళనలు, ఉద్యమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



*భువనగిరి ప్రజాస్ఫూర్తి: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం ఐడిఓసి ఆవరణ వద్ద జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్ , కృతిక, టి.జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి ,కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అగాపే గుడ్ షెపర్డ్ హై స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రం లోని అగాపే గుడ్ షెపర్డ్ (ఏజీఎస్) హై స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సి నీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహ న్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు బాబు మోహన్ బహుమతులు అం ద జేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డా.కే.ఎం. జాన్, కరస్పాండెంట్ జయమని జాన్, పి.ఎజ్రా, డా.కారల్, డా.రయన్ ఇమ్మానుయేల్, ప్రిన్సిపాల్ టి.రాజు, ఏఓ వి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వాటర్ సప్లై కార్యాలయం లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని మున్సిపల్ వాటర్ సప్లై కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, ఇ ఇ కిరణ్, ఎ ఇ తిరుమలయ్య, వాటర్ సప్లై సిబ్బంది సమీ, నాగరాజు ,మున్సిపల్ సిబ్బంది ఎస్ఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట డివిజన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ లు వేరువేరుగా పాల్గొని పలు ప్రాంతాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలుత దితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండల వ్యాప్తంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం , మండల తాసిల్దార్ కార్యాలయం అలాగే పోలీస్ స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు లలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఆయా కార్యాలయాల ఉన్నతాధికారులు త్రివర్ణ పతాకం ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి జెండా వందనంచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పార్థసారథి తహసిల్దార్ స్రవంతి ఎంపీడీవో సరోజ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్ మండల విద్యాధికారి శత్రు నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్ పశువైద్యాధికారి రవి నాయక్ ఏపిఎం అజయ్ వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నా

# జనగామ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : జనగామ జిల్లా స మీకృత కలెక్టరేట్ ఆవరణలో 80వ స్వా తంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాల మణి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మైత్రేయ కూచిపూడి కళాక్షేత్రం, శాన్ మారియా హైస్కూల్, ఘన్‌పూర్ బాలికల పాఠశాల,సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల నర్మెట్ట, ఏకశిల పబ్లిక్ స్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు.ఉత్తమ ఉద్యోగులు, సాధకులకు ప్రశంసాపత్రాలు,వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో పాటు క్రీడాకారులు, మాజీ సైనికులు, పారిశుద్ధ్య కార్మికులు, ఉత్తమ విద్యార్థులు, మహిళా సర్పంచులు,ఉపాధ్యాయులు ,దివ్యాంగులు తదితరులకు ప్రశంసాపత్రాలు,అవార్డులు అందజేశారు. వివిధ విభాగాలకు చెందిన వందలాది మంది ఉద్యోగులు, అధికారులు సత్కారం పొందారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్ల ను ప్రజాప్రతినిధులు,అధికారులు సందర్శించి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద 30 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, మహిళా,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 25 మంది దివ్యాంగులకు రెట్రోఫిటెడ్ మోటార్ వాహనాలు పంపిణీ చేశారు. కార్యక్రమం లో ఆర్డీఓ గోపీరామ్,వివిధ శాఖల అధికారులు,పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు అందిస్తుంది

* **మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




ప్రజాస్ఫూర్తి, నల్లగొండ: మహిళలు వృత్తి,వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో 3 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నీలగిరి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపును ప్రారంభించారు. అంతేకాక సూపర్ మార్కెట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు, బ్యాంకు లింకేజీ రుణాలు, ధాన్యము కొనుగోలు కేంద్రాల నిర్వహణ, బస్సుల నిర్వహణ, సోలార్ యూనిట్ ల ఏర్పాటు, ఇన్సూరెన్స్ వంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండలో ఏర్పాటుచేసిన నీలగిరి మహిళా శక్తి పెట్రోలు పంపు రాష్ట్రంలోనే 3 వదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డీజీఎం, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, 9వ వార్డు కార్పొరేటర్ బనావత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 1.05 కోట్ల కుటుంబాల కు స్మార్ట్ రేషన్ కార్డులు



జనగామ,ప్రజాస్ఫూర్తి : రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు.శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ ఆవరణలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాల మణితో కలిసి లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుతో ప్రతి కుటుంబానికి ఆరు కిలోల బియ్యం పొందే సౌకర్యంతో పాటు సంక్షేమ పథకాలు, ఆరోగ్య సేవలు, విద్యా ఫీజు రాయితీలు తదితర ప్రయోజనాలు అందుతాయని తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా కార్డుకు భద్రత కల్పించామన్నారు. రాష్ట్రంలో సుమారు 1.05 కోట్ల కుటుంబాలకు 1.87 కోట్ల కార్డులు అందించనున్నట్లు పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు, పిల్లల నమోదు, పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతరం ఉంటుందని తెలిపారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులో 11 ప్రత్యేక ఫీచర్లు ఉన్నాయని, QR కోడ్ వంటి భద్రతా అంశాలతో నకిలీ కార్డుల తయారీకి అవకాశం లేకుండా రూపొందించారని తెలిపారు. జిల్లా లో మంజూరైన 1,87,214 స్మార్ట్ రేషన్ కార్డులను 15 రోజుల్లో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని వెల్లడించారు. లబ్ధిదారులు కార్డులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీసేవా కేంద్రాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణితో కలిసి ప్రారంభించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు సభ్యులు లక్ష్మీ నారాయణ నాయక్,ఆర్డీఓలు గోపి రామ్, కిరణ్ ప్రకాష్, డీసీఎస్ఓ సురేష్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా" శబరీష్, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పోలీస్ అధికారులకు సేవా పతకాలు అందచేశారు

## చైతన్య విద్యా నికేతన్ హై స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుంనగర్ లో గలచైతన్య విద్యా నికేతన్ హై స్కూల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ ఫౌండర్ & ఛైర్మెన్ చైతన్య విద్యా నికేతన్ విద్యా సంస్థల డా|| శివరాత్రి యాదగిరి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అందరు కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శివరాత్రి మంగాదేవి, ప్రిన్సిపాల్ శివరాత్రి సాయితేజ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అంబేద్కర్ నగర్, చింతల్ , చంద్ర నగర్, నందానగర్ గవర్నమెంట్ పాఠశాల, గాంధీనగర్ గవర్నమెంట్ పాఠశాల, మారుతి నగర్, విజయ్ నగర్ కాలనీ, సంజయ్ గాంధీ నగర్, రంగారెడ్డి నగర్లో అంగన్వాడీ కేంద్రంలో, రంగారెడ్డి నగర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద , గురుమూర్తి నగర్లలో స్థానిక కాలనీల సంక్షేమ సంఘాలు, మహిళా సంఘాలు మరియ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా రంగారెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా సంఘం నాయకురాళ్లు, యువజన నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో మలబార్ గోల్డ్ నెక్లెస్ మేళా

* **23 వరకు ప్రత్యేక ఆఫర్లు.. 22 క్యారెట్ల పాత బంగారంపై 0% తగ్గింపు**




కూకట్‌పల్లి, ప్రజాస్ఫూర్తి : మలబార్ గోల్డ్ & డైమండ్స్ కూకట్‌పల్లి షోరూమ్‌లో ప్రత్యేక నెక్లెస్ మేళా ప్రారంభమైంది. ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు కొనసాగనున్న ఈ మేళాలో అత్యాధునిక డిజైన్లతో రూపొందించిన బంగారు, వజ్రాభరణాల ప్రత్యేక కలెక్షన్‌ను వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రముఖ అతిథులు, శ్రేయోభిలాషుల సమక్షంలో మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా వినియోగదారులను ఆకట్టుకునేలా 22 క్యారెట్ల పాత బంగారు నగల మార్పిడిపై 0% తగ్గింపు ప్రకటించారు. అలాగే పరిమిత కాలపు ఆఫర్లలో భాగంగా బంగారు, రత్నాలు, వజ్రాలతో రూపొందించిన ప్రత్యేక నెక్లెస్ డిజైన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు.మలబార్ గోల్డ్ & డైమండ్స్ పారదర్శక ధరల విధానం, నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ వినియోగదారులకు విస్తృత శ్రేణి ఆభరణాలను అందిస్తోంది. వివాహాలు, శుభకార్యాల నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ నెక్లెస్ మేళా నగల ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలు

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేం ద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

* **శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తోందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి,మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి తో కలసి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లడుతూ ప్రజలకు భద్రత తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు మరింత పారదర్శకంగా, అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో 2,51,513 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలకు భారీగా నిధులను మంజూరు చేస్తున్నది. ఏప్రిల్ 2025 మాసము నుండి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొత్తం 5034 టన్నులకు గాను కిలోకు రూ.49.11 పైసలు చొప్పున మొత్తం రూ.24,73,20,420/ ప్రభుత్వం నిధులు వినియోగిస్తుందన్నారు. ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ 2026 మూడు నెలలకు గాను ఒకేసారి రేషన్ పంపిణీ చేయుటకై 15,104 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయించడం జరిగిందన్నారు. దీనికిగాను మొత్తం రూ.74,19,61,260/ ప్రభుత్వం నిధులు వినియోగిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరంటు, సబ్సిడీ గ్యాస్ సిలెండర్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వడం జరగలేదన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రాష్ట్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించడం ఎంతో మేలు అని అన్నారు.జిల్లాలో అర్హులైన లబ్ధిదారులందరికీ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల,ఆర్డీవోలు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సూర్యాపేట పట్టణంలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలైన వారికి బహుమతులను ఇరిగేషన్ శాఖ సిఇ నాగభూషణం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు దేశభక్తిని చాటే పాటలు, ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ శ్రీనివాసరెడ్డి ,యాదగిరి, రాజకుమార్, ప్రకాష్,ఫసియుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో వరల్డ్ ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ అర్హటిక్ యోగ ఫౌండర్ గ్రాండ్ మాస్టర్ "చోవాకోక్ సుయ్" జయంతి సందర్భంగా ప్రాణికి హీలింగ్ ఫౌండేషన్ సూర్యాపేట మరియు హుజూర్నగర్ సెంటర్ల ఆధ్వర్యంలో , సర్వారం గ్రామంలోని నిరుపేద కుటుంబం పెండెం వెంకయ్య కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం మరియు 2000/ నగదును విరాళంగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో యరగాని రామకృష్ణ, పాలూరి అంజయ్య, పానుగంటి రాజేష్, బొల్ల వెంకటేశం, పెండేల కనకారావు, బెల్లంకొండ శ్రీనివాస్, సర్వారం గ్రామ సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వరరావు, బుడిగ రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మువ్వన్నెల జెండా రెపరెపలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు అత్యంత వైభవంగా,దేశభక్తి స్ఫూర్తితో నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సెల్యూట్ చేశారు.అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్యాచ్ వాలు శ్యామ్ సుందర్ శర్మ,గడ్డం అశోక్ కుమార్,శశివర్ధన్ రెడ్డి, రాధా పటేల్, వార్డ్ కౌన్సిలర్ శ్రీదేవి,ఇందు భారతి,సరోజా పద్మ, దిడ్డి మహేష్,సురేష్‌నాయక్,నరేష్‌నాయక్,పెద్ద బోయిన రవి యాదవ్,గాడిపెల్లి శ్యామ్,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగాలఘణపురంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని లింగాల ఘణపురం మండలంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రై వేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళా శాలలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, వివిధ సంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనం గా జెండా వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతి నిధులు, రాజకీయ నాయకులు, విద్యా సంస్థల నిర్వాహకులు జాతీయ జెండా ను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆల పించారు. అనంతరం మహాత్మా గాంధీ తో పాటు దేశ స్వాతం త్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమ రయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకు న్నారు.

## ఎం.పీ అరవింద్ వ్యాఖ్యలను ఖండించి న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




జనగామ, ప్రజాస్ఫూర్తి : టీపీసీసీ అధ్య క్షులు మహేష్‌కుమార్ గౌడ్ పై ఎం.పీ ధర్మపురి అరవింద్ చేసిన వ్యక్తిగత, అనుచిత వ్యాఖ్యలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్రంగా ఖండించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీ సామాజిక వర్గానికి చెందిన కీలక నేతపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బాధ్యతాయుతమైన ఎంపీ పదవిలో ఉన్న అరవింద్ తెలంగా ణ అభివృద్ధి,ప్రజా సమస్యల పై మాట్లా డాల్సింది పోయి వ్యక్తిగత దూషణలకు దిగడం తగదని హితవు పలికారు. ఇక పై ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా సం యమనం పాటించాలని, లేనిపక్షం లో తగిన విధంగా బదులిస్తామని బీర్ల ఐల య్య హెచ్చరించారు.

## హుస్నాబాద్ లో ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్ మున్సిపాలిటీలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, మల్లె చెట్టు చౌరస్తా, నెహ్రూ చౌక్, గాంధీ చౌక్ , అక్కన్నపేట రోడ్డు రామవరం రోడ్డు తదితర ప్రాంతాలలో వివిధ రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.హుస్నాబాద్ మున్సిపాలిటీలో చైర్మన్ దండి లక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం హుస్నాబాద్ కోర్టులో , ఆర్డీవో కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.పట్టణంలోనే ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో కూడా ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో స్వేచ్ఛ సమానత్వం కై పోరాడుదాం



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం లో గల సిపిఎం జిల్లా కార్యాలయం మంచికంటి భవన్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలందరికీ ఆర్థిక న్యాయం, సామాజిక న్యాయం, రాజకీయ న్యాయం అందిస్తామని హామీ ఇచ్చింది కానీ అవేవీ నెరవేరటం లేదని , స్వతంత్ర సమరయోధులు ఆనాడు కలలుగన్న సౌభాగ్య దేశంగా లేదని, దశాబ్దాలు గడిచిన పేదల కష్టాలు తీరలేదని, కార్పొరేట్ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా 'సోషలిస్టు భావజాలాన్ని, మతోన్మాదానికి వ్యతిరేకంగా సెక్యులర్ భావాలను ప్రజల్లోకి జొప్పించి రాజకీయ ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ,ఏజె రమేష్ సిపిఎం నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: 80.వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట ధన్వంతరి అనుభవ వైద్యుల సంఘం అధ్యక్షుడు వంగరి విష్ణు నేతృత్వంలో ధన్వంతరి దేవాలయ ప్రాంగణం లో 80వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కొమ్ము రాము, సంఘ కోశాధికారి ఉప్పల రవికుమార్, సహ వ్యవస్థాపకులు కామినీ లక్ష్మీ నరసయ్య, గౌరవ అధ్యక్షులు శోభన్ బాబు, మెడికల్ అడ్వైజర్ ఆంజనేయ చారి, అడ్వైజర్ నిరంజన్ రెడ్డి, వి ఎస్ చారి, నాగభూషణం చారి, ఉపాధ్యక్షులు సుప్పాల ఆంజనేయులు, పుట్ట చంద్రమౌళి, జమాల్, ఆత్మరామ్, మరుపాల సుదర్శన్, మేడారం రాజు, బోడ రాంప్రసాద్, రాము, విజయ్, సత్యం, సుల్తాన్ నరహరి సత్యనారాయణ, మహిళా విభాగం సెక్రటరీ చిలువేరు శాంత, లీల సురేష్ తదితరుల వైద్య మిత్రులు పాల్గొన్నారు.

## వైష్ణవి టెక్నో స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : : 80.వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్పురి కాలనీ లో గల వైష్ణవి టెక్నో స్కూల్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైష్ణవి విద్యా సంస్థల చైర్మన్ చెప్యాల నర్సింహులు గౌడ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పలుపోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లతోపాటు మెమొంటోలను అందజేశారు. అదే విధంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వికారాబాద్, ప్రజాస్ఫూర్తి : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జాతీయ జెండాను ఎగురవేసి, పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు వికారాబాద్ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా విధుల నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు , సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పతకాలను ప్రదానం చేసి, వారి విజయాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ఎఆర్ డిఎస్పీ వీరేష్, డిఎస్పీ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, ఆర్ఐ నాగరాజు, ఎస్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహార పరిరక్షణ విభాగంలో ఉత్తమ జిల్లా అధికారిగా డా. ఎన్. శివశంకర్ రెడ్డికి ప్రశంసా పురస్కారం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నల్గొండ జిల్లా ఆహార పరిరక్షణ అధికారి డా. ఎన్. శివశంకర్ రెడ్డి ఉత్తమ జిల్లా అధికారి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పురస్కారానికి ఎంపికయ్యారు. ఆహార పరిరక్షణ విభాగంలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఆహార భద్రతా ప్రమాణాల అమలు, తనిఖీలు, నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు , ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందుకు ఆయన సేవలను గుర్తించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఐ.ఏ.ఎస్. చేతుల మీదుగా డా. ఎన్. శివశంకర్ రెడ్డి కి ప్రశంసాపత్రం అందజేశారు ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఆహార పరిరక్షణ రంగంలో డా. ఎన్. శివశంకర్ రెడ్డి చేస్తున్న కృషిని జిల్లా పరిపాలన అభినందించింది.

## జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజా స్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులతో కలిసి జాతీయ గీతాలపన చేశారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ మిఠాయిలు, బహుమతులు అందజేశారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కలెక్టర్ క్యాంపు కార్యాలయ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భైంసా ఏరియా ఆసుపత్రిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు




ప్రజా స్ఫూర్తి, భైంసా : స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా భైంసా ఏరియా ఆసుపత్రి లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పెద్ద మొత్తం లో పాల్గొన్నారు. అనంతరం బస్ట్ స్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి జాతీయ జెండా ను ఆవిష్కరించారు.అదే విధంగా బిజెపి ఆధ్వర్యంలో భైంసా లోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఇండస్ట్రీలో జాతీయ జెండా ను ఆవిష్కరించారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన

*** 50 యూనిట్ ల సేకరణ**

(ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్) : లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జీడిమెట్ల లోని షటిలైట్ టౌన్ షిప్ లో చేపట్టిన రక్తదాన శిబిరం లో 50 మంది పాల్గొని రక్తదానం చేశారు. తలసేమియా బాధితుల కోసం ప్రతి ఏడాది రక్తదాన శిబిరం చేపడుతున్నామని లయన్స్ క్లబ్ 320 బి గవర్నర్ లయన్ శైలజ నాయర్ తెలిపారు. యువత సమాజ సేవలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 320 బి జిల్లా ప్రతినిధులు లయన్ అవంతి రెడ్డి, టీ రాజేంద్ర ప్రసాద్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, రవి కుమార్, ఫ్రాన్సిస్, బిర్రు ఆంజనేయులు, మహంకాళి, పాలడుగు కృష్ణ, దేవత రాం కుమార్, సిద్ధం రెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టరేట్లో అట్టహాసంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



ప్రజా స్ఫూర్తి, భైంసా : జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతాలపన, జాతీయ గేయాలపన చేశారు. అంతకుముందు కలెక్టర్ కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ సంఘ భవనంలో మహబూబాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. యూనిట్ అధ్యక్షులు రూపురెడ్డి వెంక రెడ్డి అధ్యక్షత వహించినారు. ఇట్టి కార్యక్రమం నకు సమన్వయకర్తగా మండల యూనియన్ ప్రధాన కార్యదర్శి కాంపాటి మహేందర్ వ్యవహరించారు..మండల శాఖ గౌరవాధ్యక్షులు బొల్లోజు రత్నమాచారిచే పతాక ఆవిష్కరణ గావించినారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మైస నాగయ్య,కొండబత్తుల ఈశ్వర్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నటువంటి బైరి జనార్ధన్,పుచ్చకాయల రామచందర్ ను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమములో సంఘ సీనియర్ బాధ్యులు వలబోజు సోమయ్య,సంకా బద్రినారాయణ,సోమా గోవర్ధన్,రమణయ్య, గరికపాటి వెంకటేశ్వర్లు,గరిపెల్లి రాజు,రఘుపతి,బద్రిబాయి, వెంకటేశ్వర్లు,మాజీ సీఐ అంబటి రవీందర్,జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు ప్రాథమిక సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## జీడిమెట్ల ఐలా కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : జీడిమెట్ల పారిశ్రామికవాడ ఫేజ్ 3లో ఉన్న జీడిమెట్ల ఐలా కార్యాలయంలొ శనివారం 80వ స్వాంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.జీడిమెట్ల ఐలా కార్యదర్శి పి.కృష్ణతీవర్ణ పతాకాన్నిఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సిద్దిపేట జోనల్ మేనేజర్ బి.మధు, ఐలా మేనేజర్ సుధాకర్ రెడ్డి, డిజెడ్ఈ ఎల్.రామదాసు, డిప్యూటిజోనల్ మేనేజర్ కె.స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## సప్తగిరి కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి : ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఓసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు గంప రాజు, గోలీ లావణ్య, కొమ్మల రమేష్‌చారి, పోతుల పవన్, ఉల్లేరావు బన్నీ, దేవేందర్, గడ్డం సరూప, సుభద్ర, మట్టి నాగమణి, శ్రావణి, కట్టకొల్ల భారతి, రాజేశ్వరి, శోభారాణి, అఫ్జల్ పాషా, మంచినీళ్ల వైకుంఠం, జంపయ్య, ఆకినపల్లి శివ, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం సేవలను జిల్లా కలెక్టర్‌కు వివరించిన సెక్రెటరీ డాక్టర్ స్నేహలత



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డా. స్నేహలత మరియు బోర్డు డైరెక్టర్ గంట లక్ష్మి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ సేవలు, కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అందిస్తున్న నాణ్యమైన విత్తనాలు, వివిధ రకాల మొక్కలు, జీవ ఎరువులు, వర్మీకంపోస్ట్, సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన ఇన్‌పుట్స్ మరియు సాంకేతిక సలహాల గురించి జిల్లా కలెక్టర్ కి తెలియజేశారు. రైతులకు శిక్షణ కార్యక్రమాలు, క్షేత్ర ప్రదర్శనలు, పంటల సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సహజ , సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రత్యేకంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు అందుబాటులో ఉన్న వెర్మీకంపోస్ట్, జీవ ఎరువులు మరియు ఇతర సేంద్రియ ఇన్‌పుట్స్‌ను మరింత విస్తృతంగా అందించి, రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా కృషి విజ్ఞాన కేంద్రం సేవలను మరింత విస్తరించి, నూతన వ్యవసాయ సాంకేతికతలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం ద్వారా రైతుల ఉత్పాదకత, ఆదాయం పెంపొందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కె.వి.కె గడ్డపల్లి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జ్ డి. నరేష్, శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, ఎ.కిరణ్, స్టెనోగ్రాఫర్ ఎం. సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మనిషి నడిచే చెట్టు కావాలి: మొక్కల వెంకటయ్య



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రతి మనిషి నడిచే చెట్టుగా మారాలని, ప్రతి మొక్కలోనూ ఏదో ఒక ఔషధ గుణం ఉంటుందని మొక్కల వెంకటయ్య అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఔషధ మొక్కల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఔషధ మొక్కల విశిష్టత, వాటి ప్రయోజనాలను ఆయన ప్రజలకు వివరించారు. ఔషధ మొక్కల స్టాల్‌ను అదనపు కలెక్టర్ దారా వేణుగోపాల్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) విద్యాచందన సందర్శించారు. మొక్కల వెంకటయ్య ప్రత్యేకంగా తయారు చేసిన లెమన్‌గ్రాస్ టీని వారికి అందజేశారు. స్టాల్‌ను సందర్శించిన అధికారులు, ప్రజలకు వివిధ ఔషధ మొక్కల ప్రత్యేకతలను వివరించారు. అనంతరం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఔషధ మొక్కలను ప్రజలకు ఉచితంగా అందజేశారు. మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్య పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చని వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా, రామవరం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా, దశరథ్ రజువా, ఝాన్సీ రాణి, జె.చంద్రమౌళీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువతకు ఉద్యోగ , ఉపాధి కోసం శిక్షణ అందజేస్తాను



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ఆర్యవైశ్య యువత నేడు ప్రధానంగా నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటుందని, ఆర్యవైశ్య యువతకు విద్యతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణ అవసరమని,ఉద్యోగ నియామకాల పై అవగాహన మరియు ఉపాధి కల్పించే విధంగా ఆర్యవైశ్య యువతకు కంప్యూటర్ శిక్షణ అందిస్తామని ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంపటి శభరినాధ్ అన్నారు. 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారి నివాసం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడుతూ ఇప్పటికే వాసవి క్లబ్ ద్వారా తాను అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు తప్పి గాంధి, పోతుగంటి వెంకటేశ్వర్లు,వెంపటి పురుషోత్తం, కలకోట లక్ష్మయ్య , ఈగ వెంకటేశ్వర్లు, గుండా శ్రీధర్, యువజన సంఘం,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యామ సంతోష్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్ , తాళ్లపెల్లి రామయ్య, వీరవెల్లి రామూర్తి, పాలవరపు వెంకటేశ్వర్లు, నాయకులు తోట శ్యామ్, రవీందర్, రాచకొండ శ్రీనివాస్, శ్రీరంగం రాము, మిట్టపల్లి రమేష్, పబ్బతి వేణు మాధవ్, నవిలిపురి నరేంద్ర, వుప్పలంచు కృష్ణ, జర్నలిస్టులు కొండా శ్రీనివాసరావు, తల్లాడ చందన్, బచ్చు పురుషోత్తం, కొండ్లె కృష్ణయ్య, భవనారి శ్రీనివాస్, కిట్టు, చల్లా సత్యనారాయణ, సోమ సుమన్, బెలిదె శ్రీను, రామూర్తి, తవిడిశెట్టి కృష్ణకుమార్, సురేష్, రమేష్ ,దండిగె సుభాష్, ముప్పారపు భాను ప్రసాద్, చిల్ప అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి ,నల్లగొండ : జిల్లా కేంద్రంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థినిలు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతికభ కనబరిచిన ఉద్యోగులకు మేమంటోళ్లు అందజేశారు అలాగే జిల్లాలోని వివిధ శాఖల ప్రగతిని వివరిస్తూ ప్రదర్శించిన శకటాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఎస్పీ శరత్చంద్ర పవర్ మేయర్ చైతన్య శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ గ్రంథాలయ సంస్థ ఆఫీస్ ఖాన్ జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు వివిధ పార్టీల నాయకులు కార్పొరేటర్లు పాల్గొన్నారు

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వికారాబాద్, ప్రజాస్ఫూర్తి : 80.వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వికారాబాద్ వార్డ్ నెం. 10 అనంతగిరిపల్లి లో అర్థ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీజేఎంయు గౌరవ అధ్యక్షులు వార్డ్ 10 అనంతగిరిపల్లి మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై హింద్ నినాదాలతో దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో. 25 వ వార్డు కౌన్సిలర్ వినోద్ కుమార్ ,మాజీ కౌన్సిలర్ మురళి , మాజీ కౌన్సిలర్ ఇక్బాల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమ శ్రీధర్ , కాలేదు .మిద్దె రాములు , వెంకటేష్ , జగదీష్ , సెంట్రింగ్ యూనియన్ ప్రెసిడెంట్ నాగరాజు , నందు , శీను , నరసింహులు. సాయి. బాబా. బాగయ్య శేఖర్ రాము పవన్ కురువ శీను. నర్సింలు. ఇమ్రాన్ , ప్రవీణ్ మనీ. సిహెచ్ ప్రవీణ్, నారాయణ.గిరి రాజు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి , భైంసా : 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ భావం, దేశభక్తి ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అంతకు ముందు జిల్లా పోలీసు కార్యాలయంలో, ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో పోలీసు అధికారులు, సిబ్బంది జాతీయ జెండా ను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు.కార్యక్రమం అనంతరం పోలీసు అధికారులు మరియు సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఓ ఎం.డి. యూనస్ అలీ, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, మల్లేష్, ఆర్ఐలు రామ్‌నిరంజన్, త్రిపాల్, శేఖర్, రామకృష్ణ, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించరు, పుర ప్రముఖులను, అధికార, అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,మెదక్ ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ లు, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆర్చి కళావేదిక ప్రారంభం

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్మలచెరువు నందు శనివారం రోజున క్రీస్తు శేషులు దొంతి రెడ్డి నరసమ్మ జ్ఞాపకార్థం వారి మనవడు తీగల నర్సిరెడ్డి పాఠశాలకు స్వాగత త్వరణం (ఆర్చి), కళావేదిక నిర్మించి దాత తీగల నరేష్‌రెడ్డి చేత ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఇట్టి కళావేదిక ఖర్చు 25 లక్షల రూపాయలు తో నిర్మించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడమర్తి వీరబాబు గ్రామ సర్పంచి బచ్చలకూరి శీను గ్రామ ఉపసర్పంచి కందుకూరి కృష్ణారెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాశం అరుణ గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# MOVIE  TIME



## రశ్మిక షెడ్యూల్ క్యాన్సిల్

రశ్మిక మందన్న గాయం కారణంగా అల్లు అర్జున్ రాకా మూవీ షూటింగ్ షెడ్యూల్స్ తారుమారయ్యాయి. ఆగస్ట్ ఫస్ట్ వీక్‌లో రశ్మిక ఈ సైంటిఫిక్ థ్రిల్లర్ మూవీ చిత్రీకరణలో భాగం కావాల్సి ఉంది. గాయం కారణంగా ఆమెపై చిత్రీకరించాల్సిన షెడ్యూల్‌ను దర్శకుడు అట్లీ క్యాన్సిల్ చేశాడట. పూర్తిగా కోలుకున్న తర్వాతే ఆమె పాత్రకు సంబంధించిన సన్నివేశాలను షూట్ చేయాలని నిర్ణయించుకున్నాడట. సెప్టెంబర్ లాస్ట్ వీక్ లేదా అక్టోబర్ ఫస్ట్ వీక్‌లో రశ్మిక రాకా సెట్స్‌లో అడుగుపెట్టే అవకాశం ఉందట. దీంతో షూటింగ్ నెలన్నరకుపైగా ఆలస్యం కానున్నట్లు సమాచారం. ఈ మూవీలో రశ్మికతో పాటు దీపికా పడుకోణ్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.



## అలా తిరగడానికి సిగ్గుండాలి



బాలీవుడ్ సీనియర్ హీరో గోవిందాపై ఆయన భార్య సునీత అహుజా మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. గోవిందా, కోమల్‌రాణి స్వర్ణకర్ ముంబై ఏయిర్‌పోర్ట్‌లో క్లోజ్‌గా ఉన్న ఓ వీడియోలో సోషల్ మీడియాలో వైరల్ కాగా దీనిపై సునీత రియాక్ట్ అయ్యింది. సినిమా షూటింగ్ కంప్లీట్ కాకుండా ప్రమోషన్ల పేరుతో విచ్చలవిడిగా తిరుగుతున్నారు. గోవిందా బాలీవుడ్‌లో ఓ షుగర్ డాడీలా మారిపోయాడు. వయో భేదాలను మరచిపోతున్నాడు. కుటుంబం, ఇద్దరు పిల్లలు ఉన్నారని గుర్తులేదేమో. హీరోయిన్లతో సంబంధాలు పెట్టుకోవడం అతడికి అలవాటే, కూతురు వయసున్న అమ్మాయితో తిరగడానికి సిగ్గుండాలి అంటూ హాట్ కామెంట్స్ చేసింది. కాగా గోవిందాపై కోర్టులో విడాకుల పిటిషన్ కూడా వేసింది. ప్రస్తుతం గోవిందా వయసు 62 ఏళ్లు కాగా.. కోమల్ రాణి వయసు 30 కావడం గమనార్హం. ఇదిలా ఉండగా హిందీలో రూపా పేరుతో తెరకెక్కుతున్న మూవీలో గోవిందా, కోమల్ రాణి జంటగా నటిస్తున్నారు.



## త్రిషకు విజయ్ సెల్యూట్.. వైరల్

ఇండిపెండెన్స్ డే వేడుకల్లో చెన్నై క్వీన్ త్రిష స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. చారిత్రక ఫోర్ట్ సెయింట్ జార్జ్‌లో జరిగిన ఈ వేడుకల్లో దళపతి విజయ్ తల్లిదండ్రులతో కలిసి ఆమె పాల్గొన్నది. మొదటి వరుసలో కూర్చొని వేడుకలను తిలకించింది. త్రిష తల్లి ఉమా కృష్ణన్ కూడా హాజరయ్యారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తూ విజయ్ ముందుకు సాగారు. తన తల్లిదండ్రులతో పాటు త్రిష వద్దకు రాగానే సెల్యూట్ చేశారు. త్రిష కూడా బదులుగా విజయ్‌కి సెల్యూట్ చేసింది. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## ఓటీటీలోకి చెన్నై లవ్‌స్టోరీ

కిరణ్ అబ్బవరం లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ మూవీ చెన్నై లవ్‌స్టోరీ ఓటీటీ వచ్చేస్తోంది. రిలీజ్ డేట్‌తో పాటు ప్లాట్‌ఫామ్ ఖరారయ్యాయి. ఆగస్ట్ 21 నుంచి సోనీ లివ్ ఓటీటీలో ఈ రొమాంటిక్ లవ్‌స్టోరీ స్ట్రీమింగ్ కాబోతుంది. తెలుగుతో పాటు మరో నాలుగు భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు ఓటీటీ ప్లాట్‌ఫామ్ ప్రకటించింది. ఈ మూవీలో శ్రీ గౌరిప్రియ హీరోయిన్‌గా నటించింది. కేవలం 15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ 50 కోట్లకుపైగా వసూళ్లను దక్కించుకుంది. బేబీ ఫేమ్ సాయిరాజేష్ కథను అందించిన ఈ సినిమాకు రవి నంబూరి దర్శకత్వం వహించారు. చాలా కాలం గ్యాప్ తర్వాత తనదైన శైలి మెలోడీ పాటలతో మణిశర్మ మ్యూజిక్ లవర్స్‌ను మెప్పించాడు. ప్రస్తుతం నాలుగు సినిమాలతో పాటు ఓ వెబ్‌సిరీస్ చేస్తూ హీరోగా బిజీగా ఉన్నాడు కిరణ్ అబ్బవరం.




## హిందూ ముస్లిం ప్రేమకథతో..

శంబాల బ్లాక్‌బస్టర్ తర్వాత ఆది సాయికుమార్ సైరాభాను పేరుతో ఓ వెరైటీ లవ్‌స్టోరీ చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సైరాభాను ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌తోనే సినిమా కథేమిటన్నది చెప్పేశారు. హిందూ అబ్బాయిగా ఆది సాయికుమార్, ముస్లిం యువతిగా హీరోయిన్ బాంధవి శ్రీధర్ కనిపించడం ఆసక్తిని పంచుతోంది. వీరు ఒకే బైక్‌పై జర్నీ చేస్తూ కనిపించారు. పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో టెంపుల్‌తో పాటు మసీద్ కనిపిస్తున్నాయి. హిందూ అబ్బాయి, ముస్లిం అమ్మాయి ప్రేమకథతో ఈ మూవీ రూపొందనున్నట్లు ఈ పోస్టర్ ద్వారా మేకర్స్ హింట్ ఇచ్చారు. ఈ మూవీని హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.